JESUS REDEEMS MINISTRIES

# యవ్వనస్తుల ప్రపంచం

ఫిబ్రవరి 2024



ఎన్ని సార్లు
నేను ఆయన ప్రేమను
తృణీకరించి దూరమైపోయినను,
ఆయనకు నా మీద కలిగినది

# ఆశ్చర్యకరమైన ప్రేమ

# ప్రధాన ద్వారము



ప్రియమైన యవ్వన హృదయులకు ప్రియమైన శుభములు!

ప్రేమ అని చెప్పునప్పుడు అనేకుల మనస్సునకు కలిగేది, పురుషుడు, స్త్రీ ఇరువురి మధ్యలో కలిగే ప్రేమ మాత్రమే. చాలా తరాలుగా, యుగాలుగా ఈ ప్రేమ పలు రకాలుగా చెప్పబడుచు వచ్చుచున్నది. ఈ ప్రేమ అనునది చాలా వేదనకరమైన ముగింపులను ఇచ్చినను, ఇంకా ఈ మనుష్యుల యొక్క ప్రేమ గొప్పగా మాట్లాడబడుచున్నది, మెచ్చుకోబడుచున్నది, పొగడబడుచున్నది. ఈ ప్రేమకు అంతా శ్రేష్టమైన ఒక ప్రేమ కలదు. అది ఆశ్చర్యకరమైన ప్రేమ, అర్థముచేసుకోలేనటువంటి ప్రేమ, నిబంధనలేని ప్రేమ.

## ఎందుకు అది ఆశ్చర్యకరమైన ప్రేమ అనగా.....

### తెలియదు

◀ **ఆ ప్రేమ మరచుట తెలియదు** – ఎన్ని సార్లు నేను ఆయన ప్రేమను మరచి దూరమైపోయినను, నన్ను గూర్చి ఆయన తలంపుతోనే ఉన్నారు, నన్ను కనిపెట్టియున్నారు.

◀ **ఆ ప్రేమకు నన్ను అవమానించడము తెలియదు** - ఎంత తెగింపుతో ఆయనను తృణీకరించి, పాపములో పడి, పరిశుద్ధ జీవితములో తప్పిపోయి పడి పడి లేచినను నా కుమారుడు/కుమార్తె మరల జీవించును అని నా దిగంబరత్వమును మూసి పలుమార్లు పైకి తీసి, మరలా పరుగెత్తజేసె ప్రేమ.

◀ **ఆ ప్రేమకు నన్ను తిరస్కరించుట తెలియదు** – దేనికి పనికిరాడు అని ప్రపంచమే త్రోసివేసినను, ఉపయోగమేలేదు అని తిరస్కరించినను నన్ను కుప్పలోనుండి, ధూళినుండి పైకి తీసి, పుటమువేసి ఉపయోగించు ప్రేమ.

### తెలియును

◀ **ఆ ప్రేమకు ప్రేమించుట తెలియును** – ప్రపంచములోనే అతి పెద్ద పాపము వ్యభిచార పాపము. ఆ పాపమును చేసిన స్త్రీని ఎవ్వరు క్షమించలేదు. అందుకు బదులుగా చంపుటకు రాళ్ళను ఎత్తినప్పుడు, తన చేతులతో క్షమాపణను తన మాటలద్వారా క్రొత్తజీవితమును అనుగ్రహించుటకు ఆ ప్రేమకు తెలియును.

◀ **ఆ ప్రేమకు పగులగొట్టి తయారు చేయుటకు తెలియును** – కొన్ని కదిలించలేనటువంటి బండ వంటి హృదయాలను తన చేతుల శక్తిచేత పగులగొట్టి తయారుచేసి, శక్తినిచ్చి కొత్త పదునుగల ఉపకరణముగా మార్చి, మెరుగుపెట్టిన బాణముగా మార్చుటకు ఆ ప్రేమకు తెలియును.

◀ **ఆ ప్రేమకు హెచ్చించి గొప్పగా చేయుటకు తెలియును** – నీ క్షీణతను, ఓటములను ఎడతెరపి లేకుండా ఎదురుచూచుచున్నటువంటి నీ శత్రువునకు ముందుగా, నీకు ఒక భోజనమును సిద్ధపరచి నీ తలను నూనెచేత అభిషేకము చేసి, నిన్ను హెచ్చించి గొప్పచేసి, ఆ ప్రేమకు తెలియును.

## ఇంత ఆశ్చర్యకరమైన ప్రేమ మన ప్రభువైనటువంటి యేసుయొక్క ప్రేమ మాత్రమే!

నాకు ప్రియమైనటువంటి యవ్వనస్థుడా, నేడు ఆ ఆశ్చర్యకరమైన ప్రేమ, తన హృదయమును, తెరచిన విధముగా నీకొరకు వేచియున్నది, నిన్ను మరల క్షమించి ఇంకో జీవితము అనుగ్రహించుటకు, నిన్ను రూపొందించి ఆయుధముగా ఉపయోగించి, నిన్ను హెచ్చించి గొప్పచేయుటకు, నీవు జీవించు ఈ కాలములో, ఆయన ప్రేమను ఎరుగని, గ్రహించలేని, తెలియజేయబడని లెక్కలేనంత యవ్వనస్థుల సమూహము ఇంకా కోట్లకొలదిగా కలదు.

నిజమైన ప్రేమను ప్రపంచమునకు గట్టిగ చెప్పుటకు నీవు కావలెను.

శ్రేష్ఠమైన ప్రేమను ప్రతి ఊరికి తీసుకొని వెళ్లుటకు నీవు కావలెను.

ఈ ఉజ్జీవ రోజులలో నీవు వీక్షకుడివి కావు, భాగస్థుడివి అనునది మరువవద్దు!!

ఆశ్చర్యకరమైన ప్రేమను ఆశతో చెప్పు, మొత్తం ప్రపంచమునకు మనస్సుకలిగి చెప్పు!!

క్రీస్తు పరిచర్యలో
అవినాష్

# చిప్పలో ముత్యం

లేఖన కథ పాత్ర: సుమ
పరిశుద్ధ గ్రంథములో అనేక దేవుని యొక్క మనుష్యులను గురించి మనకు బాగా తెలుసును. కాని, మనము ఎరుగని దేవుని మనుష్యులు కూడ కలరు. వారిని గురించి 'చిప్పలో ముత్యం' అనబడే ఈ శీర్షికలో చూద్దాం.





ఎపఫ్రొదితు (Epaphroditus) ఇతనిని గురించి పరిశుద్ధ గ్రంథములో అనేక సందర్భాలలో చూడగలము. క్రొత్త నిబంధన గ్రంథములో అపోస్తలుడైనటువంటి పౌలు పిలిప్పీయులకు వ్రాసిన పత్రికలో 2:25-30 వరకు గల ఆరు వాక్యములలో మాత్రమే ఇతనిని గురించి చూడగలము. గ్రీకు మహిళ దేవతయొక్క పేరును ఆధారము చేసుకొని ఇతనికి ఎపఫ్రొదితు అనబడే పేరుపెట్టబడినది. ఇతడు అపోస్తలుడైనటువంటి పౌలు యొక్క ప్రసంగం ద్వారా యేసు క్రీస్తుని ఎరిగియుండవచ్చును అని లేఖన పండితులు చెప్పుచున్నారు.

పౌలు రోమాలో చెరసాలలో ఉండినప్పుడు పిలిప్పీయులకు పత్రిక వ్రాయబడినది. పౌలు యొక్క కొదువను తీర్చుటకై పిలిప్పీయుల పట్టణమునకు ప్రజలు ఇచ్చేటువంటి కానుకను ఎపఫ్రొదితు 800 మైలు దూరం నడచి వచ్చి పౌలుకు ఇచ్చారు. సరైన ఆహారము మరియు నిద్రలేకుండా సుదూర మైళ్ల దూరం ప్రయాణము చేసినందువలన శరీరములో మిక్కిలి వ్యాధిపడి మరణమునకు సమీపముగా ఉన్నాడు అని పౌలు ఫిలిప్పీయులకు 2:26,27,30 వాక్యములలో వ్రాయుచున్నాడు.

ఇలా కఠిణముగా ప్రయాణించి వచ్చిన ఎపఫ్రొదితును గురించి పౌలు వ్రాయునప్పుడు, ఇతడు మీ ద్వారా పంపబడిన దూత మాత్రమే కాదు, నా యొక్క సహోదరుడును, నాతోటి యోధుడును, జతపనివాడును మాత్రమే కాదు నా కొదువలో నాకు సహాయము చేసిన దేవుని మనిషి అని సాక్ష్యము చెప్పారు. తనకు ఇవ్వబడిన పరిచర్య చిన్నది అయినప్పటికిని దానిని నిజాయితిగా చేసినవారు ఎపఫ్రొదితు. క్రీస్తుని పరిచర్య నిమిత్తము తనకు మరణము సంభవించినను ఇవ్వబడిన పరిచర్యను నిజాయితీ చేసి ముగించారు.

మీరు చేసే సహాయము ఎవరికి తెలియబడక పోవచ్చు. ఎపఫ్రొదిత్తువలె నిజాయితిగా క్రీస్తు కొరకు చేయండి. ఎపఫ్రొదితు గురువు గర్వించదగిన శిష్యునిగా ఉండేను. ఇతను ఏ స్థలములోను ప్రసంగం చేసినట్లుగా లేఖనము చెప్పుటలేదు. ఇతనిని నాడు అనేకులకు తెలియకుండా ఉండియుండవచ్చును. కాని నేడు ఆయన యొక్క నిజమైన ప్రేమ మరియు పరిచర్యను మాట్లాడునట్లుగా ప్రభువు ఉంచియున్నాడు.

దీనిని చదువుచున్నటువంటి యవ్వనస్థులారా, ఎపఫ్రొదితును గురించి పరిశుద్ధ గ్రంథములో ఎక్కువగా వాక్యములు లేవు. కాని నిజమైన సేవకునిగా దేవునికి ప్రియమైనవానిగా తన గురువుగారికి ఉండెను. దానివలె మనకు అనుగ్రహించబడియున్న చిన్న బాధ్యతగా ఉండినను, పెద్ద బాధ్యతగా ఉండినను. అందులో ఎపఫ్రొదితు వలె నిజాయితీ ఉండవలెను అని దేవుడు కోరుచున్నాడు.

# మరువకుండా తలంచారు!



క్రైస్తవ కుటుంబములో జన్మించి చిన్నవయస్సులోనే ప్రభువుతో మంచి ఐక్యతతో ఉండినను. యవ్వన వయస్సులో ప్రభువుతో గల సంబంధము తెంపివేయబడి యేసయ్యకు ఆయనకు ఎటువంటి సంబంధము లేకుండా ఉన్నటువంటి సహోదరుడు జోయల్ గారిని యేసుని ప్రేమ ఎలా కోల్పోయినది అని ఆయనవద్దనే మనము అడిగి తెలుసుకుందామా?

## మీ యొక్క బాల్యమును గురించి కుటుంబమును గురించి చెప్పండి?

కోయంబత్తూర్ పట్టణములో బాగా ప్రార్థించే, విశ్వాసములో వైరాక్యముగల తల్లిదండ్రులకు ఒకే కుమారునిగా జన్మించాను. నా పాఠశాల మరియు కళాశాల చదువును కోవైలో చదివాను. ప్రస్తుతం B.Sc 3rd year చదివుచున్నాను. నా తండ్రిగారు ప్రభుత్వ కార్యాలయములో, నా తల్లిగారు పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేయుచున్నారు. బాల్యమునుండే నా అవ్వ తాత నన్ను ఆదివారము పాఠశాల మరియు ఆలయమునకు పంపుట, వాక్యములను చదివించుట, వేసవికాల లేఖనాల పాఠశాలకు పంపుట అని ఆలయములో ఏమి కార్యక్రమమైనను దానిలో తప్పకుండా పంపెదరు. చిన్న వయస్సునుండే ప్రభువును వెదకే అలవాటులో నన్ను పెంచుతూ వచ్చారు.



## సూపర్... చిన్న నాటినుంచే ప్రభువును వెదకే భక్తిలో పెంచబడిన మీరు, మీ యొక్క యవ్వన ప్రాయములో ఎలా ఉన్నారు?

8వ తరగతి వరకు ఆలయమునకు వెళ్ళుట, సినిమా చూచుట మరియు లోక పరమైన పనులను చేయుచు వచ్చాను. పూర్తిగా ప్రభువును ఇలాగే వెదకవలెను అని అప్పుడు నాకు తెలియదు. ఒక వైపు లేఖన వాక్యము చదువుట, ఆలయమునకు వెళ్లుట, ప్రార్థించుట వంటి పనులను ప్రతిరోజు తప్పకుండా చేయుచు వచ్చాను.

అదే సమయమునందు సినిమా చూచుట పాపము అని తెలియకుండా దానిని కూడ ఇంకొ వైపు చూచుచు వచ్చాను. 9వ తరగతి చదువుచున్నప్పుడు స్నేహితులతో కలిసి లోక పరమైనటువంటి కొన్ని పాప కార్యములను చేయుటకు ప్రారంభించాను.





రోజులు గడిచే కొద్ది "ఎందుకు ఆలయమునకు వెళ్లవలెను? వెళ్లవలసిన అవసరత లేదే...!" అని ప్రార్థన జీవితము కూడ తగ్గుటకు ప్రారంభించింది. ప్రార్థన తగ్గే కొలది ఈ లోక జీవితము వ్యాప్తిచెందుటకు ప్రారంభించింది. సినిమా చూచుటకు ప్రథమ స్థానము ఇచ్చుటకు ప్రారంభించాను. ప్రభువును వెదకుట పూర్తిగా తగ్గించాను. రోజులు గడిచే కొలది ఒక వాక్యమును మాత్రము చదువుట, 23వ కీర్తన లేదా 91వ కీర్తన చదవకుండా, అలాగే చూసెసి పాఠశాల వెళ్లేవాడిని. యేసయ్యకు నాకు ఎటువంటి సంబంధము లేని జీవితమును జీవించుచు వచ్చాను. నేను ఆయనను ఒక దేవుడిగా మాత్రమే చూసాను. కాని ఆయన నాలో నివసించుటకు కోరుచున్నాడు అని ఇష్టపడి ఆయనను ఆహ్వానించినది లేదు.

**ఎలా ఉన్న జీవితము ఎలాగో మారిపోయినది... సరే దాని తరువాత యేసయ్యను అంగీకరించారా? లేదా పాపకార్యములు కొనసాగించబడినదా?**

కొనసాగించబడుతూనే ఉండేది. నేను 10వ తరగతి చదువుచున్నప్పుడు ఇంకా అనేక పాప కార్యములను (ఇచ్చ, సినిమ, దేవుని దూషించుట, స్నేహితులతో కలిసి బయట తిరుగుట) వంటివి చేయుటకు ప్రారంభించాను. జీవితమును జాలిగ అనుభవించవలెను అనునదే నా యొక్క ఆలోచనగా ఉండేది. దేవుడిని వదిలి వెనుతిరుగుటకు ప్రారంభించ వెంటనే నా చదువులోను వెనుకబడ్డాను. అనవసరమైన స్నేహితులతో నా సమయమును ఎక్కువగా కేటాయ్యించడము వలన 10వ తరగతి





పరీక్షలో పెద్ద ఏమార్పును చవిచూసాను. నేను బాగా చదివే విద్యార్థి. కాని 73% మార్కులను మాత్రమే పొందగలిగాను. ఇంత తక్కువ మార్కు దొరుకుతుందని నేను ఎదురుచూడలేదు. కాని దేవుని యొక్క కృపలో ఉత్తీర్ణత సాధించాను. దాని తరువాత నేను అడిగే గ్రుపు దొరకదు అని చెప్పారు. 11వ తరగతి వచ్చినప్పుడు ఇంకా ఎక్కువ పాపములను చేయుటకు ప్రారంభించాను. ఫోన్ లేకుండా నేను ఉండలేను. Social mediaలో Tiktok, gamesఅని గంటలకొద్ది సమయమును వృద్ధా చేసేవాడిని. 11వ తరగతి చదువుచున్నప్పుడు PubG, facebook, Instagram, whatsapp, tiktok వంటివాటిలో నేను గొప్పవాడిని అని చూపించుకొనుటకు చాలా వీడియోలను పొందుపరచుచు వచ్చాను. విధిలేక ఆలయమునకు వెళ్లేవాడిని కాని ప్రభువుకు నాకు ఎటువంటి సంబంధము లేదు.

**సరే.... Social mediaకు బానిసగా ఉన్న మీరు ఎలా యేసయ్యను అంగీకరించారు?**

2020వ సంవత్సరం చదువుచున్నప్పుడు పరీక్షకు సిద్ధపడుచున్న సమయములో Lock Down వచ్చినది. ఆ రోజులలో ఇంటిని వదిలి ఎక్కడికి పోలేనందున, మొబైల్ ల్యాపుటాప్ మాత్రమే నా యొక్క కాలక్షేపముగా ఉండేది. వీటితో మాత్రమే నా యొక్క పూర్తి సమయమును గడిపాను. రాత్రి మొత్తము మేల్కొనియుండి మొబైల్ ఫోనులో ఏదో ఒకటి చూస్తు ఉండేవాడిని. ఆ రోజులలో ప్రార్థించుదాం రండి



సహో. జోయల్ గారు తన తల్లిదండ్రులతో

కార్యక్రమము ప్రసారమగుచుండెను. నా తల్లిదండ్రులు 'ప్రార్థించుదాం రండి' కార్యక్రమమును చూసేవారు. నన్ను కూడా చూడమని చెప్పేవారు నేను కూడ వేరే మార్గములేకుండా ఆ సమయములో నా యొక్క మొబైల్ మరియు ల్యాపుటాపును చార్జింగ్ పెట్టేసి అందరితో కలిసి ఆ కార్యక్రమమును చూచుటకు ప్రారంభించాను. అప్పుడు ప్రార్థన సమయములో నా కన్నవారు మాత్రమే కాకుండా నా అవ్వగారు, తాత నాకొరకు మిక్కిలి భారముతో ప్రార్థించారు. నా యొక్క పాప జీవితమును గురించి నా కన్నవారు మిక్కిలి పశ్చాత్తాపపడుటను చూచినప్పుడే, నేను ఏ పరిస్థితిలో ఉన్నానో నేను ఆలోచించుటకు ప్రారంభించాను. ఏప్రిల్ నెల ఒక రోజు రండి ప్రార్థించుదాం కార్యక్రమమును చూచుచున్నప్పుడు, మోహన్ అంకుల్, "ఒక క్రైస్తవుడు ఎలా ప్రార్థించాలి? మొదట ఎలా ప్రార్థించారు? ఇప్పుడు ఎలా ప్రార్థించుచున్నారు" అని ప్రార్థన యొక్క ప్రాముఖ్యతను గురించి మాట్లాడుటను నేరుగా నా యొక్క హృదయమునందు చొచ్చుకొని వెళ్లినది నన్ను ఆలోచనకు గురిచేసినది. ఆ సమయమునందు నుండి ప్రార్థించవలెనని ఒక చిన్న ఆశ నాలో కలిగినది. 'యేసయ్యా నన్ను వేకువజామున లేపండి! లేచి ప్రార్థించుటకు ఆశగా ఉన్నది, కాని కాని ఇంతవరకు



సహో. జోయల్ గారు తన తాతగారు అవ్వగారితో

వేకువజామున లేచి ప్రార్థించినది లేదు' అని ఒక చిన్న ప్రార్థనను చేసి పడుకున్నాను. వేకువజామున 5 గంటలకు యేసయ్య నన్ను లేపారు. నేను ఆసక్తితో లేచి 25 నిమిషములు ప్రార్థన చేసాను. 5 నిమిషములు కూడ వ్యక్తిగతంగా ప్రార్థించని నన్ను 25 నిమిషములు ప్రార్థించునట్లు చేసారు. ఆ రోజున పూర్తి రక్షణను పొందుకొన్నాను. 2020వ సంవత్సరం కృపతో నన్ను వెదకి వచ్చి ముట్టి రక్షించి ఆయన యొక్క ప్రేమను గ్రహింపజేసారు. ప్రభువును మరల వెతికే కొలది నాలో ఉన్నటువంటి పాపపు అలవాట్లను క్షమించి విడుదలను అనుగ్రహించి ఆయనయొక్క బిడ్డగా మార్చారు.

**సూపర్... రక్షించబడిన తరువాత మీ యొక్క జీవితము ఎలా ఉండినది? దేవుని ఏదైన చేసారా?**



ప్రభువు నన్ను రక్షించిన తరువాత నా యొక్క స్నేహితులతో కలిసి conference కాల్ ద్వారా 1 గంట సేపు, 2 గంటల సేపు దేశముకొరకు ప్రార్థించునట్లు చేసారు. నేను 12వ తరగతి ముగించిన తరువాత కోవైలో గల ఒక కళాశాలలో B.Sc., IT చేరుటకు సహకరించారు. కళాశాలలో చదువుచున్నపొపుడు సువార్త భారమును అనుగ్రహించారు. 2020వ సంవత్సరము డిసెంబరు నెల క్రిస్మస్ రోజులుగా ఉన్నందువలన సువార్తను ప్రకటించవలెను అన్నటువంటి భారముతో పెద్ద అనుభవము ఏమి లేకున్నను, మొదటగా కరపత్రము మరియు చాక్లెట్ తీసుకొని నా యొక్క 2,3 స్నేహితులతో కలిసి కోవైలో గల ఒక ప్రాంతమునకు వెళ్లి happy Christmas అని చెప్పి ఇచ్చాము. అది నాకు మిక్కిలి సంతోషాన్ని కలిగించినది. 2021వ సంవత్సరములో ప్రభువు కొరకు ఇంకా ఎక్కువగా చేయాలి అని తలంచుచున్నప్పుడు, నాలుమావడిలో జరుపబడిన Igniters campలో కలుసుకున్నాను. దేవుడు నన్ను అక్కడి అభిషేకము

చేసినారు. దాని తరువాత కోవైలో గల igniters teamతో (Page No.07) కలిసి మా పట్టణమును ఎలాగైన దేవుని వైపు త్రిప్పవలెనని కష్టపడి 2023వ సంవత్సరము మేము ప్రార్థించినప్పుడు. కోవై జిల్లాలో గల 11 తాలూకాలకు ప్రార్థించవలెనని దేవుడు భారముతో నింపి, ప్రతినెల ఒక తాలుకాలోను సంపూర్ణ రాత్రి ప్రార్థనలు జరుపుటకు దేవుడు సహకరించారు. ఇంకా కోవై జిల్లాలో ఉజ్జీవము కొరకును యవ్వనస్థుల రక్షణ కొరకును బృందముగా కలిసి ప్రార్థించి సువార్తను ప్రకటించుచు వచ్చుచున్నాము. ప్రభువు అనేక స్థలములలో తమయొక్క నామము మహిమకొరకు నన్ను ఉపయోగించుచున్నారు.

సూపర్... ప్రభువు ఎవరినైన ఉపయోగించుటకవుతుంది అనునది మీ యొక్క సాక్ష్యము ద్వారా తెలుసుకున్నాము.. సరే... యవ్వనస్థులకు ఏమి చెప్పాలనుకుంటున్నారు?

5 నిమిషములు కూడ ప్రార్థించుటకు తెలియని నన్ను వెదకి వచ్చి ఆయన యొక్క ప్రేమను నాకు బయలుపరచి, దర్శనములేకుండ ఉండిన నన్ను ఒక పెద్ద దర్శనముతో కలిపి ఉపయోగించుటకు అవుతుంది అంటే, దీనిని చదువుచున్నటువంటి ఎవరైనను సరే, మీరు మిమ్ములను ప్రభువుకొరకు పూర్తిగా అప్పగించుకొన్నప్పుడు, మీ ద్వారా కూడ పెద్ద కార్యములను ఆయన చేయుటకు శక్తిమంతుడుగా ఉన్నారు.

ప్రియమైన యవ్వనస్థులారా! మీరు కూడా ఒక వేళ సహో. జోయల్ వలె పాపపు అలవాట్లకు బానిసగా మారి విడిపించువారు లేకుండ, మనస్సులో ప్రభువుకు దగ్గర కావాలి అన్నటువంటి ఆశ ఉండి మీ పాపములచేత ఆయన దగ్గరకు చేరలేకుండా బాధపడుచున్నారా? నేడు పూర్తిగా మిమ్ములను ప్రభువు వద్ద అప్పగించుకొని ప్రార్థించి మీ యొక్క మార్గములను ఆయనకు అప్పగించుకొనండి. సహో. జోయల్ గారిని రక్షించి విడిపించి తమ యొక్క శ్రేష్ఠమైన సేవకు ఆహ్వానించి అనేకులకు ఆశీర్వాదకరముగా ఉంచియున్న ప్రభువు తప్పకుండా మిమ్ములను కూడ హెచ్చించును.



యేసు విడిపించుచున్నాడు
ప్రపంచ ఉజ్జీవ ప్రార్థన కేంద్రము!

చిత్తూరులో
D.No. 2-1016, 1st Floor,
Kamlambal Street,
Readspet, Konga Reddy Palli,
Chittoor, A.P., Pin-517001.
Ph: 94877 34603.

హైదరాబాద్ లో
No. 6-3-1090/C/4,
Rajbhavan Road, Somajiguda,
Hyderabad - 500 082.
Ph: 040-4202 4222 /
81060 72222 / 73309 72020

తిరుపతి లో
D.No- 19/8/112/5, 3rd Floor,
Celect mobile shop building,
Opposite to 'Unlimited' showroom,
Hathiramji Colony,
Tirupathi – 517501
Ph: 94889 38305


Timing: 9:00 A.M. to 7:00 P.M.

దేశం కొరకు ప్రార్థన చేయండి,
అప్పుడు ప్రభువు మీ దుఃఖమును సంతోషముగా మార్చును.

మిమ్మును ప్రేమతో పిలుచుచున్నవారు, సహో. మోహన్ సి లాజరస్

TEC - 1

# చరవాణిని నియంత్రించు!



యవ్వనస్థులు ఆదునిక ప్రపంచములో అన్ని సాంకేతిక పరిజ్ఞానములకు బానిసగా మారుచున్నారు. కొందరు వాటిని సరైన విధముగా వినియోగించినను, అనేకులు అందులో చిక్కుకొని జీవితమును కోల్పోవుచున్నారు. ఈ సాంకేతిక వ్యాసము ద్వారా సాంకేతిక అభివృద్ధి మరియు దానియొక్క బానిసత్వములో నుండి విడుదలను పొందుకొనుట ఎలా? మనము ఉపయోగించు మొబైల్ ద్వార ఆ బానిసత్వమును జయించుట ఎలా అనునది ప్రతినెల చూడబోవుచున్నాము.




## ఈ నెల DIGITAL WELL BEING అనే సెట్టింగులోని యొక్క వ్యవస్థను గురించి చూద్దాం.

చరవాణి ఎక్కువగా ఉపయోగించుచు వచ్చుచున్న మీరు? మీరు దాని నుండి బయటకు రాలేక పోవుచున్నారా? ఈ సెట్టింగ్స్ మీకు మిక్కిలి సహాయకరముగా ఉండును.

సాధారణముగా మన జీవితములో అనేక విషయములు అవసరమైనవిగాను ఉండినను, కొన్ని విషయములు పరిధి దాటేటప్పుడు. అది మనకు కీడుగా పరిణమిస్తుంది. ‘పరిమితి దాటితే అమృతము కూడా విషయము’ అని మన ఊరిలో ఒక సామెత చెప్పెదరు.

అదేవిధముగానే ఈ చరవాణి యొక్క వినియోగము కూడ. మనకు ఉపయోగము గల APPగా ఉండినను, ఎక్కువ సమయము వెచ్చించినట్లయితే అది మనకు ఆపదగా పరిణమిస్తుంది.

FACEBOOK ప్రారంభించిన తొలిదినాలలో అనేకులు “క్రొత్త స్నేహితుల చట్రం తయారుచేయబోవుచున్నాను” అని అందులో ప్రవేసించి, కాలక్రమేణ మోహము తెలియనివారివద్ద, తమ రహస్యములను పంచుకొని నాశనమునకు గురయ్యారు. కాని ప్రస్తుతం కొందరు

FACEBOOK పేజీలలోని వార్తలు చదువుటకొరకు ఉపయోగించుచున్నాము అని ప్రతిరోజు ఏమేమి వార్తలు వచ్చుచున్నది, దేశములోని పరిస్థితి ఏమిటి తెలుసుకొనుటకు మాత్రమే ఉపయోగించుచున్నాము అని చెప్పి సమయము సందర్భము చూడకుండా నిరవధికంగా 1 గంటకు పైగా అందులో సమయమును వెచ్చించుచున్నారు.

YOUTUBE ని చూసేటప్పుడు అయితే కూడ ఇదే కథ. టిక్ టాక్ అనబడే APP ద్వారా తన సామర్థ్యమును తెలియజేయుటకు ప్రయత్నించి అందులో సమయమును వెచ్చించి విజయమును పొందుకొనిన యవ్వన తరము కన్నా ఓటమితో మానసిక ఒత్తిడికి లోనయినవారు ఎక్కువ. కొంచెము సేపు RELAXATIONకొరకు ఆడుకొంటున్నాను అని చెప్పి, ఆన్ లైన్ గేమ్స్ ఆట్లాడి అందులో సమయమును పోగొట్టుకొనుటతోపాటు ఎక్కువ ధనమును పోగొట్టుకొనిన యవ్వనస్థులు లెక్కకు మించిన వారు కలరు.

సరే, ఇన్ని సమస్యలకు చరవాణిని ఉపయోగించుట మాత్రమే కారణమా? అంటే సమస్య అదికాదు? దానిని ఎక్కువగా వినియోగించుట అసలు సమస్య. సమయమును చూడకుండా అందులో మునిగి పోవుటవలన తమకే తెలియకుండా సాతాను వలలో పడిపోవుచున్నారు. అందుకు ఒక పరిష్కారమే DIGITAL










WELL BEING అనబడే SETTING. దీని ద్వారా చరవాణిని ఎంతసేపు ఉపయోగించవలెను అనునది TIME సమయమును సెట్ చేసికొనవచ్చును. ఇందుకొరకు APP DOWNLOAD చేయవలసిన అవసరము లేదు. అన్ని చరవాణిలోను SETTING అనబడే OPTION ఉండును. మీ ఫోనులో SETTINGS -> DIGITAL WELL BEING AND PARENTAL CONTROLS అనబడే OPTIONను ఒక రోజుకు ఎంత సేపు MOBILE PHONE ఉపయోగించి యున్నారు అని చూడవచ్చును. అందులో గల WEEKLY REPORT చూసినట్లయితే మీరు ఒక వారములో, ఎంత సేపు ఏమేమి APPకు ఎంత సమయము వెచ్చించియున్నారు అనునది తెలియజేయబడుతుంది.





అదేవిధంగా SCREEN TIME GOALలో మీ చరవాణి ఎంతసేపు మాత్రము ఉపయోగించ తలంచుచున్నారో, అంత సమయము మాత్రము SET చేసినట్లయితే చాలును మీరు నిర్దేశించిన ఆ సమయమునకన్న ఎక్కువగా వినియోగించునప్పుడు మిమ్ములను హెచ్చరించును. అందుకు కింద గల APP TIMERలో మీరు నిర్దేశించిన APPలను మీరు తక్కువగా ఉపయోగించుటకు తలంచారో. ఆ యొక్క APPకి TIME SET చేసుకొనవచ్చును. దానికి తరువాత నిర్దేశించిన సమయమునకన్నా ఎక్కువగా మీరు ఉపయోగించునప్పుడు అదే QUIT అగును. మరలా మరుసటి రోజు మాత్రమే ఉపయోగించగలరు. ఇలా మీరు మీకు ఒక కట్టుబాట్లను పెట్టుకొనునప్పుడు మీరు చరవాణి బానిసత్వమునుండి బయటపడగలరు.

“అన్నిటియందు నాకు స్వాతంత్ర్యము కలదుగాని అన్నియు చేయదగినవి కావు. అన్నిటియందు నాకు స్వాతంత్ర్యము కలదుగాని నేను దేనిచేతను లోపరచుకొనబడనొల్లను.” (1 కొరింథీయులకు 6:12) అని అపోస్తలుడైన పౌలు చెప్పుట ఈ కాలమునకు ఎలా అనుగుణముగా ఉన్నదో చూడండి! చరవాణిని ఉపయోగించుటకు మనకు అధికారము కలదు, కాని దానికి బానిసగా కాకుండా ఉండుటకును నేర్చుకొనవలెను.

నా స్నేహితులారా! ఈ సమాచారము మీకు ప్రయోజనకరంగా ఉండియుండవచ్చునని అని నమ్ముచున్నాను. మళ్ళీ వచ్చే నెల ఇంకొక భిన్నమైన TECH సమాచారముతో మిమ్ములను కలుస్తాను.

Heart Beat

# అందమైన ప్రారంభం; కాని...






నేను కళాశాల చదువును ముగించి IAS Coaching లో చేరి చదువుచున్నాను. నేను ఒక IAS Officerగా బాధ్యతను స్వీకరించి, ప్రజలకు సేవ చేయాలి అన్నటువంటి తలంపుతో చదువుచున్నాను. చివరి సారిగా వ్రాసిన పరీక్షలో సాధించిన తక్కువ మార్కుల వలన విజయమును పొందుకొను అవకాశమును పోగొట్టుకున్నాను. ఈ సంవత్సరము బాగా కష్టపడి చదివి విజయమును సాధించుటకు ప్రయత్నించుచున్నాను. నేను నా స్నేహితులును కలిసి చదువుటకు ప్రారంభించాము. ప్రారంభములో బాగా కలిసి మెలిసి చదువుటను కొనసాగించుచు వచ్చాము. రోజులు గడిచే కొలది మా యొక్క శ్రద్ధ కొంచెం చదువును మీదనుండి Chatting, Social media, entertainment వంటి వాటి మీద మళ్ళింది. కలిసి చదువుట కన్నా కథలు మాట్లాడుట, Online games అని మాకు తెలియకుండానే సమయమును వృధా చేయుచున్నాము. Coaching Centerలో జరిపిన కొన్ని testలలో fail అయ్యాము. అయినా కాని నాకు అటువంటి స్నేహమే ముఖ్యము అని తోచుచున్నది. నాకు ఏమి చేయవలెనని తెలియలేదు. IAS examకు సమయము దగ్గరవుచున్నది. ఒక రకమైనటువంటి భయము నన్ను ఆవహించినది. ఏమి చేయవలెనని తెలియలేదు. నా తల్లిదండ్రులు నా మీద ఎక్కువ నమ్మకమును కలిగియున్నారు. ఈ సారు నేను ఉత్తీర్ణత సాధించలేదంటే, వారి మనస్సు విరిగి పోవును. నేను ఏమి చేసేది? – అరుణ, తిరుచ్చి.

ప్రియమైన సహోదరి అరుణ, మీ ఉత్తరము ద్వారా మీ యొక్క వేదన బాగ అర్థమగుచున్నది. ఇంకా ప్రస్తుతం కలిగియున్న భయం మిమ్ములను పనిచేయనీయకుండా నియంత్రించియుండుటను నా ద్వారా అర్థం చేసుకోగలను.
అరుణ, మొదటగా మీ యొక్క ఉద్దేశమును నేను అభినందించుచున్నాను. అందరు చదివి, డబ్బు, పేరు, ప్రఖ్యాతులు సంపాదించవలెనని ఆలోచించే కాలములో, "పేదవారికి సహాయము చేయవలెనని, అని ఊరి ప్రజలకు సేవను చేయవలెను" అన్నటువంటి మీ యొక్క శ్రేష్టమైన ఉద్దేశమును అభినందించుచున్నాను. అందమైన ప్రారంభం, కాని ప్రస్తుతం చదువు మీద ఉండే మీ యొక్క శ్రద్ధను చెదరగొట్టే పనులకు మిమ్ములను ఎరుగకుండా స్థానమిచ్చియున్నారు. ఇటువంటి తడబాటు ఏ రోజు ఎటువంటి విజయాన్ని అందించదు.
స్నేహం అనునది మంచిదే. కాని ఆ స్నేహం మీ యొక్క లక్ష్యమును పొందుకొనుటకు సహకారముగా ఉండవలెను కాని, దానిని కోల్పోవుటకు కారణముగా ఉండినట్లయితే, ఆ స్నేహమును కొనసాగించవలెనా అని మీరు ఆలోచించుకొనవలెను.
అరుణ, ఈ స్నేహం ప్రస్తుతం మీ యొక్క లక్ష్యమును వైపుగా వెళ్లనీయకుండా, దారి మళ్ళించుటకును, తడబడునట్లు చేయుచున్నదానిని మీరు గ్రహించి దానినుండి మిమ్ములను మళ్ళించుకొన్నట్లయితే శ్రేయస్కరముగా ఉంటుంది.





## మీరు మీ కలలుగన్నటువంటి IAS అన్నటువంటి విజయమును పొందుకొనుటకు చేయవలసినటువంటి కొన్ని Tips:

"నా స్నేహితురాలి వద్ద IAS Exam ముగిసే వరకు మాట్లాడుటను నిలివేసెదను" అని నిర్ణయించుకోవడం.

ఈ నిర్ణయమును మీ స్నేహితురాలివద్ద వారు అర్థం చేసుకునే విధముగా చెప్పండి. ఈ స్నేహము ఇద్దరి కలలను, భవిష్యత్తును ప్రభావితం చేస్తుంది అని చెప్పండి.

ఇంకా Social Mediaను ఎక్కువగా ఉపయోగించవద్దు. Mobile Usageను తగ్గించుటకు ప్రయత్నించండి.

Coaching Centerలో వీలయినట్లయితే మీరు వెళ్లే సమయమును మార్చుకొని, మీ స్నేహితురాలు రాని సమయమునందు వెళ్లుటకు ప్రయత్నించండి. వీలుపడనట్లయితే Coaching Centreను మార్చుకోండి.

'దేని కొరకు నా కలను కోల్పోను' అన్నటువంటి ఒక దృఢమైన నిర్ణయమును తీసుకొనండి.

IAS Prelims & Main exam వరకు మిమ్ములను దారి మళ్ళించే అనవసరమైన Appsను (Fb. Instagram, snapchat, games apps etc.,) మీ ఫోనులో నుండి uninstall చేయుట మంచిది. (To Avoid distractions).

YouTube మరియు మీ యొక్క సమయమును ఎక్కువ దొంగలించే Appsలకు time సెట్ చేసి ఉంచండి.

ప్రారంభములో Time table వేసి చదివినట్లుగానే ప్రతి ఒక్క subjectకి సరిపడినటువంటి Time వెచ్చించి చదువుటకు ప్రయత్నించండి.



ఇలా మీరు మీ యొక్క మనస్సును ఒక కట్టుబాటులోనికి తీసుకొని వచ్చి, పైన పేర్కొన్నటువంటి అన్నింటిని చేయునప్పుడు విజయమును పొందుకొనుటకు అవకాశము ఎక్కువ కలదు.

## పాటించకపోవుట వలన కలుగు నష్టములు:

స్నేహమే ముఖ్యము అని నిర్ణయించుకొని స్నేహితురాలి యొక్క స్నేహమును కొనసాగించినట్లయితే. IAS కల జీవితాంతం ఒక కలగానే ఉండిపోవును.

అందమైన ప్రారంభము, అవమానము అనబడే ముగింపునకు తీసుకొని వెళ్లును.

విజయమును సాధించి, కలెక్టరుగా అభివృద్ధి పొందుకొనవలసిన మీరు ఒక వైఫల్యము చిహ్నముగా మారుటకు అవకాశము కలదు.

మీ కుటుంబమునకు మీ ద్వారా ఒక పెద్ద ఏమార్పును. తలదింపు రావచ్చును.

"ఎందుకనగా ఇటువంటి ఒక ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకొనుటకు అవుతుందా? నేను క్రింద పడిపోయెదనా. ఓటమిని పొందుకొనెదనా" అని సొమ్మసిల్లి పోవద్దు.

అరుణ, మీకు యేసు అనబడే మంచి స్నేహితుడు ఉన్నారు. ఆయన ద్వారా మీకు ఎటువంటిక పరిస్థితిలోను సహాయము చేయుటకు అవుతుంది. మీ యొక్క పతనమును మార్చుటకు ఆయన ద్వారా అవుతుంది. నమ్మకముతో యేసయ్యాను, నాకు సహాయము చెయ్యండి అని వేడుకొని చూడండి. ఆయన మీకు ఒక విజయమును అనుగ్రహించి మిమ్ములను హెచ్చించుటకు అవుతుంది! **"... నీకు తోడైయున్నాను భయపడకుము నేను నిన్ను బలపరతును నీకు సహాయము చేయువాడను నేనే నీతియను నా దక్షిణహస్తముతో నిన్ను ఆదుకొందును" (యెషయా 41:10)** అనబడే లేఖన వాక్యమును బట్టి ప్రభువు మిమ్ములను బలపరచి మీ యొక్క లక్ష్యమును పొందుకొనుటకు సహాయము చేయును.

# విజయ పతాకమును కొనసాగించుటకు పోరాడు!

ప్రియమైన సాధకులకు, నా యొక్క ప్రియమైన శుభములు! మనము మన యొక్క జీవితములో తీసుకొనే ప్రతి చిన్న ప్రయత్నమునకు వెనుక పెద్ద విజయము దాగియుండును. మనము చేసే మిక్కిలి పెద్ద తప్పు ఏమనగా, మనకు ముందు ఉండే పోరాటమును చూచి వెనుతిరుగుటయే. పోరాటము లేదా ఓటమికి వెనుక ఉండే విజయము వైపునకు పరిగెత్తినట్లయితే, పోరాటాము ఏమియు లేకుండా వెళ్లిపోవును. అలా విజయము వైపు పయనించిన సహోదరుల యొక్క సాధనను విజయ యాత్ర మీకొరకు...



జి.బి. సుందరరాజన్ మరియు సౌందర్ రాజన్ ఇద్దరు ఎక్కువగా చదువనివారు. ఇద్దరు పాఠశాల చదువును మాత్రమే ముగించియున్నారు. వారి కుటుంబము కొరకు సొంతము స్థలము ఉండినందువలన ఇద్దరు ఆ స్థలములో కాయగూరలను పండించారు. కాని చిన్న లాభం కూడ వీరికి దొరకలేదు. లాభము లేనందువలన తీసుకున్న అప్పు ఎక్కువగుటకు ప్రారంభించినది. అందువలన వేరే సంస్థకు ఉద్యోగమునకు వెళ్లారు. అయితే వీరికి సొంత వ్యాపారము ప్రారంభించవలెనని ఆశ ఉన్నందువలన సహోదరులు కలిసి సుగుణ ఫుడ్స్ ప్రైవేటు సంస్థ, అనబడే సంస్థను 1984వ సంవత్సరము కేవలం 5000 రూపాయి పెట్టుబడితో చిన్నదిగా ప్రారంభించారు. కోళ్ళ ఫారం వ్యాపారమును ప్రారంభించారు.

ఇందులోను ఎక్కువ ఆదాయం పొందుకొనుటలో మిక్కిలి కష్టపడ్డారు. ఈ సమయములోనే షరతులతో కోళ్ళ పెంపకము గురించి ఆలోచించుటకు ప్రారంభించారు. 1990లో మూడు ఫారములతో కలిసి నిబంధనలతో కోళ్ళ ఫారమును ప్రారంభించారు. ఈ ప్రయత్నమును చూసిన అందరు మీరు ఎన్నటికిని విజయమును పొందుకొనబోవుట లేదు అని హేళన చేసారు. ఇతరులు చేసిన హేళనను పెద్దగా తీసుకొనలేదు. దానిని సవాళుగా తీసుకొని నిబంధనలతో ఫారమును మాదిరిని ప్రామాణికరించడాన్నికి, "కోళ్ళ అనుసందానం" అనబడే ఆలోచనను



తీసుకొనివచ్చారు. కోళ్ళ పెంపకమునకు అవసరమైన మేత, టీకాలు, మందులు, ప్రీమిక్స్ మరియు ఉపకరణములు వంటి అన్నింటిని అత్యవసరమైన వస్తువులుగాను పలు రకాలైన సంస్థల ద్వారా తయారు చేసి. సుగుణ సమూహం అనబడే ఒక సంస్థ ద్వారా అందుబాటులోనికి తెచ్చి. ఈ మార్గములో సుగుణ నాణ్యమైన వ్యవసాయ పరికరములకు ఒక ప్రమాణమును నిర్దేశించింది. అందరు ఆశ్చర్యపడే విధంగా కొన్ని సంవత్సరములలో రూపాయి 7 కోట్లు మొదలుకొని (ఆదాయమును) ఆర్జించారు. ఇంకా దేశవ్యాప్తంగా 66 మేత ఫ్యాక్టరీలను ప్రారంభించారు.

ఈ అభివృద్ధిని చూసి ఇంతటితో ఆపివేయకుండా, సంస్థను విస్తరించుటకు ప్రయత్నించారు. ఇండియాలో మాత్రమే కాకుండా కొన్ని విదేశాలకు ఎగుమతి చేయుటకు ప్రారంభించారు. నేడు, ఆఫ్రికా మరియు ఆసియా పసిఫిక్ దేశములలో గల నాలుగు దేశములలో 8,000కి ఎక్కువైన ఉద్యోగస్థులకు పైబడిన వ్యవసాయుల యొక్క స్థిరమైన జీవనాధారమునకు సుగుణ ఫుడ్స్ కారణముగా ఉన్నది. 80కన్నా ఎక్కువైన కోడిపిల్ల ఫారములు, 60కి ఎక్కువైన మేత ఫ్యాక్టరీలు అధునాతనమైన టీకాలు మరియు ప్రీమిక్స్ ఉత్పత్తి సంస్థలతో, సుగుణ సమూహం ఒక బలమైన ఒక పెద్ద వృక్షముగా ఎదిగియున్నది. 5 వేల రూపాయలతో ప్రారంభించబడిన ఈ సంస్థ నేడు కోట్లకొలది ఆదాయమును ఆర్జించుచున్నది.

దీనిని చదువుచున్న భవిష్యత్తు సాధకులారా! సుగుణ ఫుడ్స్ సంస్థ తక్కువ కాలములో ఎదిగినట్లుగా కనిపించవచ్చును. కానీ ప్రతీ అడుగులోను వారి యొక్క సాధన అనబడే పతకమును నాటుటకు బలమైన పోరాటములను ఎదుర్కొని యున్నారు. జీవితము మొత్తము పోరాటముగా ఉండబోయేది లేదు. కానీ పోరాటములు వచ్చునప్పుడు వాటిని తెగింపుతో ఎదుర్కొనునప్పుడు ఖచ్చితముగా విజయము మనలను వరిస్తుంది!

# పరీక్షకు సిద్ధపడుట ఎలా?





పరీక్షకు సిద్ధపడేవారియొక్క ఆందోళనను తొలగించుకొనవలెను. ఆందోళన చదివినవాటిని మరచిపోవునట్లు చేయును.

ప్రశ్న పత్రములో ఒక ప్రశ్నకే పలు రకాలైనటువంటి సమాధానములు ఉండును. అందువలన ప్రశ్నలను చదువునప్పుడు అర్థం చేసుకొని చదువవలెను.



ఏ పాఠం కష్టముగా ఉన్నదో దానికి ఎక్కువగా సమయమును వెచ్చించవద్దు. ఎందుకనగా దానిని మాత్రమే ఎక్కువ సేపు చదివితే, వేరే పాఠములను చదువుటకు సమయము ఉండదు. సమయ పట్టికను ఏర్పరచి చదవండి.

చివరి సమయములలో చదివే విద్యార్థులు అందరు అన్నింటిని చదువకుండా, ముఖ్యమైన ప్రశ్న సమాధానములను చదివినట్లయితేనే విజయమును పొందుకొనవచ్చును.



పరీక్షను వ్రాయు పిల్లలకు ఆహారము మిక్కిలి అవసరము. భోజనము చేయకుండా చక్కగా పరీక్ష వ్రాయలేరు. కాబట్టి 2 ఇడ్లీ తిని లేదా ఒక గ్లాసు పాలు త్రాగి వెళ్ళవచ్చును.

ఆహారము ఎంత ముఖ్యమో అదే విధంగా నిద్ర కూడా ముఖ్యము. బాగ నిద్రించితేనే శ్రద్ధ మొత్తం చదువు మీద ఉంటుంది.

# యేసయ్య ప్రేమ ఆశ్చర్యమైన ప్రేమ!






సందేశము: మోహన్ సి. లాజరస్

"ఆయన సంచరించుచు యెరికో పట్టణములో ప్రవేశించి దానిగుండా పోవుచుండెను. ఇదిగో సుంకపు గుత్తదారుడును ధనవంతుడునైన జక్కయ్య అను పేరుగల ఒకడు యేసు ఎవరోయని చూడగోరెనుగాని, పొట్టివాడైనందున జనులు గుంపుకూడి యుండుట వలన చూడలేకపోయెను. అప్పుడు యేసు ఆ త్రోవను రానై యుండెను గనుక అతడు ముందుగా పరుగెత్తి, ఆయనను చూచుటకు ఒక మేడి చెట్టెక్కెను." (లూకా 19:1-4)

యేసు యెరికో అనబడే ఒక పట్టణమునకు వచ్చునప్పుడు సుంకరులకు అధికారిగ (CHIEF TAX COLLECTOR) ఉన్నటువంటి జక్కయ్య అనబడ ఒక మనుష్యుడు ఒక పెద్ద ధనవంతుడు ఉండికూడ మనస్సులో సమాధానము లేకుండ మిక్కిలి మనశ్శాంతి లేకుండ ఉన్నాడు. ఆ పరిస్థితిలో యేసు ఆ పట్టణము గుండా వెళ్లుచున్నాడు అనబడే వార్తను విని ఆయనను చూడవలెనని కోరికతో వచ్చాడు. యేసునని చూచుటకు చుట్టు విస్తారమైన ప్రజలు గుంపుకూడియున్నారు. జక్కయ్య మిక్కిలి పొట్టివాడు ఉన్నందువలన, ప్రజల గుంపులో దూరి అతని ద్వారా యేసుని చూచుటకు కాలేదు. యేసయ్యను ఎలాగైన చూడవలెనని కోరికతో పరుగెత్తుకొని వెళ్లి ఒక మేడి చెట్టు మీదికెక్కి కూర్చున్నాడు. తనను చూచుటకు ఒక మనుష్యుడు ఆత్రతగా చెట్టు ఎక్కి వేచియున్నాడు అన్నదానిని ఎరిగియున్న యేసు కన్నులెత్తి చూచి, "జక్కయ్య త్వరగా దిగి రా, నేడు నీ ఇంట్లో బస చేయవలెను" అని చెప్పారు. దానిని కొంచెం కూడ నమ్మనటువంటి జక్కయ్య లెక్కలేనంత సంతోషముతో ఆ చెట్టు మీదనుంచి దిగివచ్చి, యేసయ్యను తన ఇంటికి తీసుకొని వెళ్లాడు.

అప్పుడు ఆ పట్టణపు ప్రజలు అందరు "ఇతడు పాపియైన మనుష్యుడు, అన్యాయముగా సంపాదించువాడు, లంచం తీసుకొనువాడు, ఇతడు ప్రభుత్వ అధికారిగా ఉండి ప్రజలను మోసపుచ్చి, పన్ను విధింపులో లంచం పుచ్చుకొని ఏమార్చుచున్నాడు, ఇతరుల యొక్క ఆస్తులను ఆక్రమించుకొనువాడు" అని ఆయనను తక్కువగా మాట్లాడినారు. అతని యొక్క పాపము నిమిత్తము ఆయనను ద్వేషించారు. అతనికి ప్రేమను చూపించుటకు ఎవరు లేరు. అందరిచేత ద్వేషించబడినవానిగా ఉన్నటువంటివాడు. అతనిని ప్రేమించుటకు ఎవరు లేనందువలన అతనిలో ఒక శూన్యత కనబడింది.

అప్పుడే యేసు ఆయనను కలిసి, "జక్కయ్య, ఎవరు ప్రేమించనట్లయితే నేమి? నేను నిన్ను ప్రేమించుచున్నాను. ఎవరు నీ ఇంటికి రాకపోతేనేమి? నేను వచ్చుచున్నాను" అని చెప్పినప్పుడు అతని యొక్క మనస్సు ఆశ్చర్యపడి సంతోషపడింది. గాయపడిన మనస్సుకు ఒక ఆదరణ కలిగినది. యేసు ఎలాంటివారో అని చూచుటకు వెళ్లిన అతనికి, ఆయన మిక్కిలి ప్రేమ గలవాడు; పాపులను కూడ ప్రేమించే ఒక ప్రేమగల దేవుడు అన్నదానిని తెలుసుకున్నాడు.



మత్తయి 15:32వ వాక్యములో, ప్రజలు మూడు రోజులుగా, భోజనమును మరచి, నిద్రను మరచి యేసయ్య యొక్క సందేశమును వినుచున్నారు. అప్పుడు ప్రభువు తన యొక్క శిష్యులను చూసి,

“మూడు రోజులుగా వీరు భోజనము చేయకుండా నా సమూహమందు కూర్చొని వాక్యమును వినుచున్నారు. వీరిని ఆకలితో పంప కూడదు, తిరిగి వెళ్లే మార్గములో అలసిపోయేదరు; వీరికి ఒక అద్భుతమును చేయవలెను” అని ప్రభువు అయిదు రొట్టెలు రెండు చేపలను ఆశీర్వదించి పెంపొందించి తృప్తిగా భోజనము చేయుటకు ఇచ్చి ప్రజలను సంతోషముతో పంపారు.

యేసు ఈ అద్భుతమును చేయుటకు కారణం ఏమి? “నా శక్తిని ప్రజలు చూడవలెను” అని గర్వముగా తలంచి ఈ అద్భుతమును చేయలేదు. “ప్రజలు అలసిపోయేదరు, కష్టములో ఉన్నారే, అవసరతలలో ఉన్నారే” అని కనికరించారు, ప్రేమచేత తాను అద్భుతమును చేసారు. ఆయన ప్రేమ కలిగిన ఒక తండ్రి. ఆ ప్రేమను బయలుపరచుట కొరకే ఈ ప్రపంచంలో మనిషిగా వచ్చి, మనుష్యుల మధ్యలో ప్రేమ గల ప్రభువుగా సంచరించుచుండెను.



మత్తయి 9:10వ వాక్యములో, యేసు మత్తయి ఇంట్లో భోజనము చేయుచుండినప్పుడు, పన్ను వసూలుదారుడు అని పిలువబడే సుంకరులు పాపులును పలువురు వచ్చి ఆయనతోను ఆయన శిష్యులతోను భోజనము చేసారు. దానిని చూసిన, ప్రభువుకు దగ్గరగా ఉన్నవారు తమను తాము గొప్పి ఎంచుచుండిన శాస్త్రులు పరిసయులు ఆయన శిష్యుల వద్ద, “మీ బోధకుడు సుంకరులతోను పాపులతోను భోజనముచేయుచుండుట ఎందుకు?” అని కోపముతో అడిగారు. సమాజము చేత తృణీకరించబడిన పాపులు, తక్కువ కులమువారు అని వెలివేయబడినవారితో యేసు ఎలా కూర్చియుండగలరు? అని యేసును నిందించారు.

దీనిని విన్నటువంటి యేసు, వాక్యములో, ఆయన పాపుల స్నేహితుడు అని లేఖనము చెప్పుచున్నది. ఈ సమాజములో పాపులు అని, తక్కువ కులము అని త్రోసివేయబడిన ప్రజలకు యేసు స్నేహితునిగా ఉన్నారు.

యేసు చేసిన చివరిగా అద్భుతము చేసిన అద్భుతము ఏమనగా? గెత్సెమనే తోటలో, ఆయన మీద ఈర్ష్య కలిగిన మత నాయకులు యేసుని సిలువలో కొట్టి చంపివేయవలెనని రాత్రికి రాత్రి ఆయనను ఖైదీ చేయుటకు వచ్చినప్పుడు, యేసుని శిష్యుడైనటువంటి పేతురు కోపము కలిగినవాడై ప్రధాన యాజకునియొక్క పనివానియొక్క చెవిని కత్తితో నరికెను. అతని యొక్క చెవి తెగి క్రింద పడి చెవి నుండి రక్తం కారినది. యేసు ఆ చెవిని తీసి అతికించి తనను వ్యతిరేకించిన, తనను ఖైది చేయుటకు వచ్చిన ఆ పనివానికి అద్భుతమైన స్వస్థతను అందించి తమయొక్క దైవీక ప్రేమను బయలుపరచారు.

మత్తయి., 26:50వ వాక్యములో, యేసుతో పాటు ఉండిన ఆయనను వంచించి డబ్బుకొరకు ఆయనను చూపించిన యూదాను చూచి స్నేహితుడా అని పిలుచుచున్నాడు. అతనిని కూడ ఒక శత్రువుగా తలంచలేదు. అంత ప్రేమ కలిగిన వారు యేసు.

నేను చెన్నైలో చదువుచున్నటువంటి రోజులలో యేసుని గురించి చెప్పే క్రైస్తవులు మూర్ఖులు, తప్పుడైన ఒక దేవుడిని ప్రకటించుచున్నారు అని తృణీకరించి మాట్లాడిన వాడిని నేను. యేసుని గురించి నాకు చెప్పుటకు వచ్చిన వారిని పలు ప్రశ్నలు అడిగి కేవలముగా పరిహాసము చేసి పంపివేసినవాడిని.

అంతగా యేసుని ద్వేషించాను. కాని 14 వయస్సులో గుండె ఉబ్బిపోయి కుంటివానిగా నడవలేకుండా, ఊపిరి వదలలేక, మాట్లాడుటకు వీలు లేక, భోజనము చేయలేక, నీరు త్రాగలేక, పూర్తిగా మరణకరమైన పడుకలో ఉండిన నన్ను అందరు చేయి వదిలిన సమయములో, నేను ద్వేషించిన యేసు మాత్రమే నన్ను వెదకి వచ్చి స్వస్థపరచి అద్భుతము చేసారు. నేను ద్వేషించి చులకనగా మాట్లాడిన యేసయ్యాని తాకుడల, నా మరణ పడకను మార్చి కుంటివానిగా పడియున్న నన్ను నడవచేసారు.

ఉబ్బి పోయియున్న నా హృదయము సాదారణముగా మారినది. నేడు నేను స్వస్థతతో ఉండుటకు కారణం యేసయ్య యొక్క ప్రేమ. నా ద్వారా ఆ యొక్క ప్రేమను అర్థం చేసుకొనుటకు కాలేదు.

**నాకు ప్రియమైన యవ్వనస్థులారా! ఈ ప్రపంచంలో ఆశ్చర్యకరమైన ఒక ప్రేమ ఉంది అంటే అది యేసయ్యా యొక్క ప్రేమ మాత్రమే. ఆయన మనలను ప్రేమించే ఒక మంచి దేవుడు. మనకు అద్భుతమును చేయుటకు కోరువాడు. మీరు ఆయనను విశ్వసించినట్లయితే చాలును, యేసుయ్యాను తలంచుకుంటే మనస్సులో ఒక సంతోషం కలుగును. ఆయన మధురమైనవాడు, ప్రియమైనవాడు, అద్భుతమైనవాడు యేసు అనబడే నామమును పలికేటప్పుడే అంత పెద్ద సంతోషము మన మనస్సులో కలుగును. మనకొరకు మరణించి పునరుత్థానుడైనవాడు. ఆయనను సొంతము చేసికొని చూడండి, రుచి చూడండి, అంతులేని సంతోషం మీ యొక్క మనస్సులో కలుగును!**

# ధైర్యము కలిగిన తిమోతి



మెరిసే వస్త్రములును గర్వము కలిగిన జీవితమును లేకుండా దేనికి భయపడని హృదయము కలిగినవాడై, ప్రాణములు ఇచ్చిన దేవుని కొరకు ఏదైన చేయుటకు యువ రక్తము కొట్టుకొనవలెను ప్రోత్సహముగా నిప్పువలె పనిచేసిన ఆ వీరము కలిగిన యువకుడు ఎవరు? ఆయనే మన తిమోతి. ఇతను క్రీ.శ.17వ శతాబ్దంలో జన్మించారు. ఇతను ప్రస్తుతం టర్కీలో గల లుస్త్రాకు దేశమునకు చెందిన వాడు. ఇతని పేరుని ఒక Special అండి. అలా ఏమి స్పెషల్ అని అడుచున్నారా రండి చెప్తాను.

**ఈ ఉజ్జీవ కాలములో దేవునికొరకు ఒక క్రొత్త యుగమును యేర్పాటు చేయుటకు ఎన్నుకొనబడిన నా యొక్క ప్రియమైన యవ్వన సహోదర సహోదరిమణులకు యేసు క్రీస్తుయొక్క నామములో శుభములు!**


**హలో Friends, అందరు ఎలా ఉన్నారు?**

ఈ క్రొత్త సంవత్సరమును చక్కగా CELEBRATE చేసికొనియుండెదరు, ఎక్కువగా నిర్ణయాలు తీసుకొనియుండెదరు, ఆ యొక్క నిర్ణయాలను ఈ ఒక్క నెల అవలంభించి కొంచెం కొంచెముగా STRUGGLEఅగుటకు అయి యుండవచ్చును. కాని ఒక వీరము కలిగిన యవ్వనస్థుడు తనయొక్క చిన్నతనమునుండే యేసయ్య కొరకు జీవించవలెను అని నిర్ణయించుకొనుట మాత్రమే కాదు దానిని తన జీవితములో సాధించి చూపినదే తను రాబోవు నెలలలో చూడబోవుచున్నాము.

అరే ఎవరండి ఇతను? ఈ 2024వ సంవత్సరములో నిర్ణయములను ఈ జనవరి నెలలోనే అవలంభించుటకు కష్టపడ్డాము. ఇతను జీవితాంతం అవలంభించి సాధించారా? అలా అని మీరు అడుగుట నా చెవిలో పడుచున్నది. చదువుటను కొనసాగించండి FRIENDS ఎవరిని తెలుసుకుంటారు.

లేఖనమును తెలుసుకొని, అప్పుడే నీవు తెలుసుకొనబడెదవు; ఆ చిన్నవాడు పరిశుద్ధ గ్రంథములోని మాటలను చిన్ననాటి నుంచి ఎరిగినవాడు, దాదాపుగా రెండువేల సంవత్సరములుగా తెలియజేయబడిన వాడు. అతని పేరు యొక్క ప్రాంభములోనే నిప్పు రగులుకొనుటను చూడవచ్చును. ఇది విశ్వాస గృహముయొక్క నిప్పు; రగిలించినది అవ్వగారు; నూనెను పోసినవారు అమ్మ; పెద్దలు రగిలించిన విశ్వాసమనునది ఈ యవ్వనస్థునికి పెద్ద మండినది. ఆ నిప్పు నేటికి ప్రపంచం అంతటా మండుచున్నది.

తిమోతి అనగా దేవుని ఘనపరచువాడు మరియు దేవుని ద్వారా ఘనపరచబడినవాడు అని అర్థం. ఆయన యొక్క పేరుకు తగినట్లుగానే జీవించి చూపించినవాడు. ఇతని యొక్క తండ్రిగారు ఒక గ్రీకువాడు. ఇతని యొక్క తల్లిగారు ఐనికేయ, ఒక యూదురాలు. ఈమె యొక్క అవ్వగారి పేరు లోవిసాల్. అపోస్తలుడైన పౌలు, బర్నబా వారియొక్క మిషనరీ ప్రయాణమప్పుడు లుస్త్రాకు వచ్చినప్పుడు వీరియొక్క కుటుంబము రక్షించబడినది. తిమోతికి వయస్సు 20 యవ్వన ప్రాయముగా



ఉండియుండవచ్చును. లోక ప్రేమలు మనస్సులో పరిగెత్తే వయస్సు ఇది. కాని తిమోతి చెడు కార్యములను కాల్చి యేసయ్యను తన స్వంత రక్షకునిగా అంగీకరించి, సేవకునిగా తనను అప్పగించుకున్నాడు.

ఇతని యొక్క జీవితములో అద్భుతమైన మార్పునకు కారణం పౌలు యొక్క ప్రసంగముతో కలిసి, ఇతని యొక్క జీవితములో రెండు స్తంభములుగా ఉండిన ఆయన యొక్క అవ్వగారు, తల్లిగారు మాత్రమే. వీరికి తిమోతి లోబడియుండెను.



ఇతని యొక్క అవ్వగారు మరియు అమ్మగారి ప్రార్థన జీవితము, వారు దేవుని మీద కలిగియుండ వెలకట్టలేని విశ్వాసము, తాను కూడ అటువంటి ప్రార్థన జీవితమును, దేవుడి మీద కదిలించబడలేనటువంటి వెలకట్టలేని విశ్వసము కలిగియుండవలెను అనబడే కోరికను రగిల్చి పైకి తీయబడినది.

మనము కూడ ప్రతివారము ఆదివారం churchకి వెళ్ళుచున్నాను. ఎక్కువ ప్రార్థన కూడికలకు పాలుపంచుకొనుచున్నాను. అక్కడ దేవునివద్ద మనలను అప్పగించుకొనుచున్నాము. ఎక్కువ నిర్ణయాలను తీసుకొంటాం. కాని ఎన్ని రోజులు మనము అదే ఆలోచనతో మన పరుగును కొనసాగించుచున్నాము? అక్కడ చెప్పబడిన మాటలను, మనము తీసుకున్నటువంటి నిర్ణయములను ఎన్ని రోజులు పాటించుచున్నాము.



మన యొక్క ఇంటిలో మన పెద్దలు మనవద్ద ప్రార్థించు, గ్రంథము చదువు అని చెప్పునప్పుడు ఎన్ని సార్లు దానినంతా త్రోసివేసియున్నాము. పలుమార్లు “మీరే నాకు బదులుగా ప్రార్థించండి, మేము జీవించు కాలము వేరు, మీరు జీవించు కాలము వేరు, మేము యవ్వనమును enjoy చేయవలెను” అన్నటువంటి వీర వాక్యములను అంతా మనము వారివద్ద మాట్లాడియున్నాము కదా.

కాని చూడండి friends రకరకాలైనటువంటి శీతాకోకచిలుకలు ఎగిరే ఈ యవ్వన ప్రాయము అనబడే మనయొక్క శీర్షికలో కథానాయకుడు తిమోతి ప్రభువుకొరకు అప్పగించుకున్నాడు. పౌలు అపోస్తలుడు ద్వారా తాను విన్నటువంటి లేఖన వాక్యములను తన మనస్సులో ఉంచుకొని ధ్యానించి, యేసయ్య కొరకు జీవించవలెనని నిర్ణయించుకున్నవాడు. యేసయ్య కొరకు ఈ లోక సంతోషములను త్రోసివేసి ఏదైనను సాధించవలెనని అని సంకల్పముతో, తెగింపుతో పనిచేసారు. తన యొక్క అవ్వగారు మరియు అమ్మగారికి లోబడి ఆత్మీయ జీవితములో అభివృద్ధిచెందారు.

**ప్రతిరోజు ఆయన వలె తీసుకున్న నిర్ణయములలో ధృఢముగా ఉండి, మన యొక్క తల్లిదండ్రులు మన ఆత్మీయ జీవితములో అభివృద్ధికొరకు చెప్పే సలహాలకు లోబడి తెగింపుతో తిమోతి వలె ప్రభువు కొరకు సాధించుటకు బరిలోనికి దిగుదామా?**

- வீர சகாப்தம் தொடரும்...

# ప్రార్థించే హస్తముత్రో

ఫిబ్రవరి 2024




## నిరుద్యోగం

గడచిన **2023**వ సంవత్సరములో ప్రపంచ స్థాయిలో **2,61,847** మంది ఉద్యోగమును కోల్పోయారు. PAYTM సంస్థలో గడచిన నెల **1000** మంది ఉద్యోగమునుండి తొలగించబడ్డారు. గడచిన సంవత్సరము **2,141** మంది ఉద్యోగమునుండి తొలగించబడ్డారు. డన్జో సంస్థలో గడచిన సంవత్సరం మాత్రము మొత్తం **450** మంది ఉద్యోగమును కోల్పోయారు. శ్రేష్ఠ సంస్థ తన యొక్క సంస్థలో ఉద్యోగముచేసే **600** మందికి ఉద్యోగమునుండి తొలగించినట్లు నోటీసు జారిచేసింది. ఇండియాలో మొత్తం **2** సంవత్సరములలో ఈ సంస్థలు **90,000** మందిని ఉద్యోగమునుండి తొలగించినది.

### ప్రార్థనవిన్నపములు

1. ప్రపంచ స్థాయిలో ఉద్యోగమును కోల్పోయినవారు 2 లక్షల 61 వేల మందికి ఉద్యోగము కలుగునట్లు ప్రార్థించండి.

2. ఉద్యోగమును కోల్పోయి బాధపడే యవ్వనస్థులు తప్పుడు నిర్ణయాలను తీసుకొనకుండా, వారిలో నమ్మకము కలుగునట్లు ప్రార్థించండి.

3. 2024వ సంవత్సరములో తొలగింపులు ఆపబడునట్లు ప్రార్థించండి.

4. ఐ.టీ. సంస్థలలో తగ్గుచూ వచ్చుచున్న మూలధనములు పెరిగి మంచి ఆదాయమును ఆర్జించి ఉద్యోగ అవకాశములు ఎక్కువగుటకు ప్రార్థించండి.

## వాయు కాలుష్యం - క్యాన్సర్

ఆసియా దేశములలో ఎక్కువగుచున్న వాయుకాలుష్యం కారణముగా క్యాన్సర్ రోగము ఎక్కువగుచున్నట్లుగా, ఇండియాలో క్యాన్సర్ బారిన 12 లాక్షల మందిలో 9.3 లక్షల మంది మరణించియున్నారు. 2019లో క్యాన్సర్ రోగముచేత బారిన పడినవారు మరియు బలియైనవారు గణాంకాల ప్రకారం చైనా, ఇండియా, జపాన్ దేశములు మొదటి 3 స్థానములలో ఉన్నది. ఈ దేశములలో 94 లక్షలమంది ప్రభావితం చెందియున్నారు. 56 లక్షలమంది మరణించియున్నారు. ధూమపానము, మద్యపానము, పర్యావరణ కాలుష్యం వంటి కారణములచేత క్యాన్సర్ రోగము కలుగుచున్నది.



### ప్రార్థన విన్నపములు

1. క్యాన్సర్ రోగముచేత ప్రభావితం చెందియున్న ప్రజలకు దేవుడు స్వస్థతనను గ్రహించి వారు ఎక్కువకాలము జీవించునట్లు ప్రార్థించండి.

2. క్యాన్సర్ రోగముచేత ఎవరికి మరణము సంభవించకుండా ఆపబడుటకు ప్రార్థించండి.

3. క్యాన్సర్ రోగ క్రిములు పూర్తిగా మన దేశములను వదిలి నశించుటకు ప్రార్థించండి.

4. వాయు కాలుష్యం మన దేశములో పూర్తిగా నశించబడవలెనని ప్రార్థించండి.




ఇండియా యొక్క 28 రాష్ట్రములలో, 8 యూనియన్ ప్రదేశములు కలవు. 543 స్థానములు కలవు. 91 కోట్లమంది ఓటర్లు ఓటు వేయనున్నారు. అధికార పార్టీయైనటువంటి బి.జె.పీ. దేశము మొత్తం గల 38 పార్టీలతో పొత్తు పెట్టుకొని ఎన్నికలో పోటీచేయుచున్నది. ప్రతిపక్షమైనటువంటి కాంగ్రెస్ 26 పార్టీలతో పొత్తు పెట్టుకొని ఎన్నికలలో పోటీచేయుచున్నది. ఇండియాలో ఎక్కువ పార్లమెంటు స్థానాలు కలిగిన రాష్ట్రం ఉత్తరప్రదేశము.

## ప్రార్థన విన్నపములు

1. 2024వ సంవత్సరము జరుగబోవు పార్లమెంటు ఎన్నికలలో దేవుని పాలన కలుగునట్లు, ప్రభువుకు చిత్తమైనవారు ఎన్నుకొనబడునట్లు ప్రార్థించునట్లు.

2. ఎన్నికలకు సిద్ధపడే పార్టీలు ఎటువంటి చట్ట వ్యతిరేకమైన చర్యలలోను పాలుపంచుకొనకుండునట్లు ప్రార్థించండి.

3. దేశము మొత్తం పనిచేయు 10 లక్షల పోలింగ్ బూతులలో దేవుని భద్రతత కలుగునట్లు ప్రార్థించండి.

4. ఎన్నికల అధికారులు రక్షణ శాఖవారి మీద దేవుని భద్రత కలుగుటకు ప్రార్థించండి.

# ప్రకృతి వైపరీత్యాలు

గడచిన సంవత్సరములలో లిబియాను ముట్టిన వరదలో 4,000కి పైబడినవారు మరణించారు. 10,000 మంది కనిపించకుండా పోయారు. చైనాను ముట్టిన సాయోని తుపాను ద్వారా 8,80,000కి పైబడిన ప్రజలు వెలివేయబడినారు. మొరాకోను ముట్టిన భూకంపముచేత వేలకొలది మంది బలియయ్యారు. భారి నష్టములు జరిగినవి. క్రింది లిబియాలో కలిగిన తుపాను వరదచేత 4,300కు పైబడిన ప్రజలు మరణించియున్నారు.



## ప్రార్థన విన్నపములు

1. ప్రకృతి వైపరీత్యాలు ఇక ఏ ఒక్క దేశమందు కలుగకుండునట్లు దేవుని కాపాడునట్లు ప్రార్థించండి.

2. భూకంపములు, మెట్ట చరియలు, భారీ వరదల నాశనములు కలుగకుండునట్లు ఆపబడునట్లు ప్రార్థించండి.

3. ప్రకృతి వైపరీత్యాలు గుత్తులు గుత్తులుగా మరణములు సంభవించుట అడ్డుపడునట్లు ప్రార్థించండి.

4. దేశము మీద దేవుని పాలన భద్రత కలుగునట్లు ప్రార్థించండి.



# ఆశ్చర్యమైన ప్రేమ

**లోకములో మనుష్యుడు మాత్రమేకాదు, జీవము కలిగిన ప్రతిఒక్కటి ప్రేమకొరకు ఆరాటపడుచున్నవి.**

**మనుష్యుడు తనయొక్క ఒంటరితనమును, యవ్వనమును గ్రహించునప్పుడు అతని ప్రేమ అవసరమవుతుంది. అందరి యొక్క ప్రేమ అన్ని పరిస్థితిలోను ఒకే విధముగా ఉండుటలేదు. పాఠశాల కళాశాలలో చదువుచున్నప్పుడు ఒకరి మీద ఒకరు చూపించే అభిమానము ప్రేమ, వీటి అన్ని పాఠశాల కళాశాలను వదిలి బయటికి వచ్చునప్పుడే ముగింపునకు వచ్చుటను చూచుచున్నప్పుడు, ప్రపంచ ప్రేమ ఎంత మాయమైనది అన్నదానిని మనకు తెలియజేయుచున్నది.**




కన్నవారివద్దనుండి పిల్లలకు తగినంత ప్రేమ, అప్యాయతలు దొరుకుచున్నప్పుడు అది పిల్లలయొక్క అన్ని రకాల ఎదుగుదలకు సహాయకరముగా ఉండును. అయితే ఈ ఆధునిక ప్రపంచములో పలురకాలైనటువంటి కారణములచేత తమ యొక్క పిల్లల మీద ప్రేమను, ఆప్యాయతను చూపించలేకపోవుచున్నారు. ఇలా కన్నవారి యొక్క ప్రేమ ఆప్యాయత తగ్గునప్పుడు, తాము చదివే స్థలములోనే లేదా ఉద్యోగముచేసే స్థలములో ఒకరు ప్రేమతో మాట్లాడునప్పుడే లేదా మెలిగేటప్పుడే అది ఆదరణగా మారి కొంతమంది యొక్క మాయమైనటువంటి లోక ప్రేమలో పడుపోవుచున్నారు (Fallen in love).

దేవుడు మనకు అనుగ్రహించియున్న ప్రేమ అనబడే స్వభావము, లైంగికత్వము అనబడే స్వభావము కలిసి వ్యతిరేక లింగము మీద ఒక ఆకర్షణను తీసుకొనివచ్చి, కాలక్రమేణా అది ప్రేమగా మారిపోవుచున్నది. ప్రపంచం దృష్టిలో ఇది సరైనదిగా ఉండుటచేత నేడు పాఠశాల కళాశాలలో చదివే విస్తారమైన విద్యార్థినీ/విద్యార్థులు ఇటువంటి ప్రేమలో చిక్కుకొని తమయొక్క విద్యను భవిష్యత్తును కోల్పోవుచున్నారు. దేవుని అంగీకరించిన పిల్లలు కూడ ఇటువంటి లోక ప్రేమలో పడి యేసయ్యాని దుఃఖపరచుచున్నారు. **"ఈ లోకమునైనను లోకములో ఉన్నవాటినైనను ప్రేమింపకుడి. ఎవడైనను లోకమును ప్రేమించినయెడల తండ్రి ప్రేమ వానిలోనుండదు. లోకములో ఉన్నదంతయు, అనగా శరీరాశయు నేత్రాశయు జీవపుడంబమును తండ్రివలన పుట్టినవి కావు; అవి లోకసంబంధమైనవే" (1 యోహాను 2:15,16)**

ఇశ్రాయేలు ప్రజలను కాపాడునట్లు ఎంచుకొనబడిన సమ్సోను కన్నవారి ప్రేమను హెచ్చరికను తృణీకరించి **"సమ్సోను తిమ్నాతునకు వెళ్ళి తిమ్నాతులో ఫిలిష్తీయుల కుమార్తెలలో ఒకతెను చూచెను" (న్యాయాధిపతులు. 14:1)** అతడు కావలెనని కన్నుల ఇచ్చతో పడ్డాడు **"......ఆమెయందు సమ్సోనుకు**



**ఇష్టము కలిగెను" (న్యాయాధిపతులు. 14:7).** లోక ప్రేమలోను కన్నుల ఇచ్ఛలతోను పడినవాడు కొంచెం కొంచెముగా శారీరక ఇచ్ఛలో పడి దేవునియొక్క ఆహ్వానమును దర్శనమును వదిలి దూరమైపోయాడు. చివరిగా ప్రభువు అతనిని వదిలి ఫిలిష్తీయులకు స్వప్న సింహముగా ఉండిన ఎగతాళి చేయబడే మనిషిగా మారిపోయాడు. మనము కూడ దేవునియొక్క ప్రేమను కన్నవారి సలహాను వదిలి తొలగునప్పుడు మనయొక్క జీవితము ఎగతాళి చేయబడుతుంది. దేవునిని, ఆయన అతనికొరకు ఉంచియున్న దర్శనమునుండి తొలగినప్పుడు కూడ ప్రభువు ఆయన మీద ఉండిన ప్రేమ మారలేదు.

**బలపరచుము, నా రెండు కన్నుల నిమిత్తము ఫిలిష్తీయులను ఒక్కమారే దండించి పగతీర్చుకొననిమ్మని యెహోవాకు మొఱ్ఱపెట్టి" (న్యాయాధిపతులు 16:28)**

అని అడిగినప్పుడు సమ్సోను పాపము చేసి కోల్పోయిన బలమును దేవుడు మరల ఆయనకు అనుగ్రహించి తన యొక్క ప్రేమను తెలియజేసినది ఆయనయొక్క ప్రేమ ఎంత ఆశ్చర్యమైనది అన్నదానిని సూచించుచున్నది.

సాధారణముగా మనము తప్పు చేసేటప్పుడు మనకు దగ్గరగా ఉన్నవారి ప్రేమను, ఆప్యాయతను కోల్పోతాము. కాని దేవుడు అటువంటి వాడు కాదు, ఆయన ప్రేమకు ముగింపే లేదు. మనము పాపులుగా ఉన్నప్పుడే దేవుడు మనమీద ఎంత ప్రేమను చూపారో అదే ప్రేమను మనము ఈ భూమిమీద జీవించువరకు కలిగియుండును. యేసయ్యకు తరువాత ఇతనే పరిచర్యను జరిపించవలెను అన్నటువంటి స్థాయికి పేతురు ఒక ముఖ్యమైన వ్యక్తిగా ఉన్నారు. ఇలా దేవునితో మిక్కిలి చనువుగా ఉన్నటువంటి పేతురు యేసుని తృణీకరించి మరలా పాత జాలరి వృత్తికి పోయినదిమాత్రము కాకుండా మిగతావారినికూడ పిలుచుకొని వెళ్లి పూర్తి దేవుని ప్రణాళికకు వ్యతిరేకంగా పనిచేసారు. ఇలా తనకు ద్రోహము చేసిన పేతురును యేసు జీవింపజేసి మరలా వెదకి వెళ్లి, **"..... నన్ను ప్రేమించుచున్నావా అని మూడవసారి తన్ను అడిగినందుకు పేతురు వ్యసనపడి – ప్రభువా, నీవు సమస్తము ఎరిగినవాడవు, నిన్ను ప్రేమించుచున్నానని నీవే యెరుగుదువని ఆయనతో చెప్పెను." (యోహాను 21:17).**

దానిని తరువాతకూడ "నా గొఱ్ఱెలను మేపుము" అని ఆయనకు రాజ్యముయొక్క బాధ్యతను అనుగ్రహించి ఆయనను వినియోగించినదానిని చూచుచున్నప్పుడు, యేసు పేతురు మీద కలిగియున్న ప్రేమ ఎంత ఆశ్చర్యమైనది అన్నదానిని మనకు తెలియజేయుచున్నది.



**నాకు ప్రియమైన యవ్వనస్థులారా, మనుష్యుల యొక్క ప్రేమ అనునది కొన్ని నిబంధనలను అనుసరించియుండును. కాని దేవుని యొక్క ప్రేమ ఆశ్చర్యమైనది. ఆయన ఎటువంటి నిబంధనలను లేకుండా మనలను ప్రేమించును. పేతురును ఆహ్వానించినప్పుడు ప్రభువు ఎంత ప్రేమ కలిగియుండెనో, ఆ ప్రేమను పేతురు తృణీకరించినప్పుడు కూడ ఉండెను. ఎట్టి పరిస్థితిలోను యేసయ్య యొక్క ప్రేమ మారలేదు, తగ్గ లేదు. దానివలెను ఆయన మీ మీద కలిగియుండే ప్రేమ మారదు అన్నదానిని మీరు తెలుసుకొనండి.**

எச்சரிப்பின் செய்தி ஜாய்லின்

# నైసుగా నరకం!



Hello dear friends! ఈ క్రొత్త సంవత్సరములో ఒక క్రొత్త article ద్వారా మిమ్మల్ని కలుసుకొనుటలో పెద్ద సంతోషం. టైటిల్ చూసి కొంచె లైటుగా jerk అయ్యారా? ఈ నరకం అనబడే మాటను వినిన వెంటనే, చదివిన వెంటనే చాలామందికి ఒక రకమైన భయం అసహ్యం కలుగును. కాని కొందరు 'నరకం అని ఏదీ లేదు అన్ని కట్టు కథలు' అని చెప్పుకుంటూ దాని గురించి కలతచెందకుండ జాలీయా ఉంటున్నారు.

కొందరు నరకం అలాగుంటుంది, ఇలాగుంటుంది, పురుగు, పుట్ర, పాము, తేళ్ళు అన్ని కొరుకుంది అని కల్పితముగా ఆలోచించి మాట్లాడుతారు. కాని పరిశుద్ధ గ్రంథము నరకమును గురించి ఏమి చెప్పుచున్నది అని చూద్దామా?

- అది అగ్ని గంధకము మండు గుండము. (ప్రకటన. 21:8)
- అది నిత్యాగ్ని. (మత్తయి 18:8)
- అక్కడ పురుగు చావదు అగ్ని ఆరదు అనగా ఆరకుండా ఉండును. (మార్కు 9:48)
- అక్కడ మరణము లేదు: చావుటకు కోరినకూడ చచ్చుటకు కుదరదు.
- అది చీకటి కలిగిన సక్రమముగాలేని మరణాంధాకరమైన చీకటి, వెళ్లితే తిరిగి రాలేనటువంటి చీకటి దేశం. (యోబు 10:21)
- అక్కడ ఏడ్పును పండ్లు కొరుకుట ఉండును. (మత్తయి 13:42)
- అక్కడ Day and Night నిత్య నిత్యముగా బాధించెపడెదరు (ప్రకటన 20:10) అన్నదానిని లేఖనము చెప్పుచున్నది.

"అయ్యయ్యో నరకం ఇంత ఘోరమైనదా!!! ఇంత భయంకరమైనదా ఈ స్థలమును గూర్చి చెప్పి మమ్మల్ని భయపెడుతున్నారా...?

మిమ్మల్ని భయపెట్టవలెనన్నది మా యొక్క ఉద్దేశముకాదు. **"పాపము చేయువాడే మరణము నొందును;" (యెహెజ్కేలు 18:20)** అని లేఖనము చెప్పుచున్నది. మన యొక్క శత్రువైనటువంటి సాతాను మిక్కిలి తంత్రమైనవాడు. ప్రభువు మనకొరకు ఉంచియున్న ఉన్నతమైన ఉద్దేశము నుండి తొలగించి మనలను దారి మళ్ళించుటకు లోక విచారములను తీసుకొని వచ్చి ఆశను చూపించి "ఇదంతా తప్పుకాదు... అందరు చేసేదే" అని చెప్పి ఏమార్చి నైసుగా మనలను ఆ యొక్క నిత్య పాతాళమైనటువంటి నరకమునకు తీసుకొని వెళ్ళుటకే కోపముతో తిరుగుచున్నాడు. దీనిని అర్థం చేసుకోని చాలామంది క్రైస్తవ యవ్వనస్థులు దేవుని గురించి ఎటువంటి భయము లేకుండా యవ్వన వయస్సులో నిన్ను

సృష్టించిన ప్రభువును తలంచుకొ అని లేఖన వాక్యమైనది చెప్పుచున్నదానిని కొంచెం కూడ చెవినిపెట్టకుండా “యవ్వన వయస్సులో లోక కార్యములను అనుభవించుటకొరకే... ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు” అని మనస్సుకు నచ్చినట్లు జీవించి, అపవాదికి స్థలమిచ్చి పాప అలవాట్లలో చిక్కుకొని తమయొక్క ఆత్మను మురికి చేసుకొనియున్నారు. వారికి లేఖనములోని వెలుతురును చూపి ALERT చేయుటే ఈ ARTICLEయొక్క ఉద్దేశం.



పరిశుద్ధముగా లేఖనమును బట్టి జీవించి మరణించువారు పరలోకమునకు, పాపము చేసి మరణించువారు నరకమునకు వెళ్ళువారు. పరలోకము ఉండుట ఎంత నిజమో, అదేవిధముగా నరకం ఉండుట కూడ 100% నిజం. చాలా SCIENTISTS దీనిని పరిశోధించి ధృవీకరించియున్నారు YOUTUBEలో మీరు చూడవచ్చును.

కొందరు దేవుడు ప్రేమగలవారు కదా, దేవుడు మనిషి మీద ప్రేమ కలిగియుంటే మరి ఎందుకు ఆయన మనిషి కొరకు నరకమును సృష్టించారు అని అడిగెదరు. దేవుడే నరకమును సృష్టించారు. కాని దానిని దేవుడు మనుష్యులకొరకు సృష్టించలేదు. అపవాదికొరకును ఆయన దూతలకొరకు మాత్రమే సృష్టించారు (మత్తయి 25:41)

దేవుడు లోకమును మనుష్యులను సృష్టించుటకు మునుపు, పరలోకములో దూతలతో మాత్రమే ఉన్నారు. అందులో లూసిఫరు అనబడే ఒక దూత దేవునితోనే ఉంటూ ఆయనకు విరోధముగా పాపము చేసి సాతానుగా మారిపోయాడు. ఇతనిని అనుసరించిన అనేకమైనటువంటి దూతలు అపవాదులుగా మారినారు. వీరి కొరకే నరకము సృష్టించబడినదే తప్పా, మనుష్యులకొరకు సృష్టించబడలేదు. దేవుడు తనయొక్క రూపమున సృష్టించి తమయొక్క గాలిని ఊది సృష్టించబడిన మనుష్యులు నరకమునకు వెళ్లుటను దేవుడు కొంచెం కూడ ఇష్టపడుటలేదు.

**“దుష్టులు మరణము నొందుటచేత నాకేమాత్రమైన సంతోషము కలుగునా? వారు తమ ప్రవర్తనను దిద్దుకొని బ్రదుకుటయే నాకు సంతోషము” (యెహెజ్కేలు 18:23)** అని నరకము చెప్పబడుచున్న ప్రతిఒక్క మనిషికొరకు ఆయన కన్నీరు వదిలి ఏడ్చుచున్నాడు.

BUT ఎవరైతే దేవునికి ఆయనయొక్క ఆజ్ఞలకు లోబడకుండా సాతానును FOLLOW చేసి, అతని క్రియలను అంగీకరించేవారికి, సాతాను ఏమి శిక్ష అనుభవించుచున్నాడో వారుకూడ అదే శిక్షను అనుభవించుచున్నాడు.

**Okey Friends రాబోవు నెలలో, ఏమేమి క్రియలను చూపించి మనలను ఏమార్చి పాపము చేయించి మనలను నరకమునకు తీసుకొని వెళ్లుటకు సాతాను ప్రణాళికను సిద్ధం చేసే దాని గురించి ఈ నరగ శిక్షకు తప్పించుటకు మనము చేయవలసిన పనులను గురించి ఇంకా ఈ శీర్షికలో చూద్దాం.**

## ప్రేమ సంకేతాలు

**ప్రేమ దీర్ఘకాలము సహించును:**
నిజమైన ప్రేమ చేదైనవాటిని కలిగించుట, పగతీర్చుకొను, శిక్షించుట చేయకుండా స్వయం నియంత్రణలో ఉండును.

**ప్రేమదయ చూపించును:**
నిజమైన ప్రేమ గర్వముతో కాకుండా మరొక వ్యక్తితో గల మంచి విషయములను ప్రోత్సాహపరచును

**ప్రేమ మత్సరపడదు:**
నేను కోరునది నేను చేయలేకపోవుచున్నాను అయినను, మరొకరు చేయుదానిని ప్రోత్సహిస్తాను.